748 ప్రార్థన

"అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరుకును" మత్తయి 7:7

వేచియుంటి నేసయా – ఆశతోడ నీకొఱకు ॥వేచి॥

1. ఆశ్రయించి అడుగు వారికి – అక్కరలను దీర్చెడి
ఆశ్రయంబు నీవె యనుచు – అభయ మిడితి గావున ॥వేచి॥
2. పట్టుదలతో నుపవసించి= ప్రార్థనలను సల్పెడి
భక్తున్ దర్శించి నీదు – శక్తినిత్తు గావున ॥వేచి॥
3. వ్యాక భావ మెరుగలేక – ఆత్మ నంపీ దెలుపమనగ
వాక్య భోజనంబు నిచ్చి జీవమిత్తు గావున ॥వేచి॥
4. కుమిలికుమిలి నీరసిల్లి – నలిగి విరగే గానలేక
కూర్మితోడ వెదకి వెదకి – విమోచింతు గావున ॥వేచి॥
5. మనస్సునందు శాంతిలేక – మార్గమేమి గానలేక
గాంచి బ్రోవుమనుచే వేదన్ – శాంతి గూర్తు గావున ॥వేచి॥
6. చెడ్డమనసు ప్రేరణమున – చెడ్డపనుల జేయబూన
శుద్ధమనసు నంపి నన్ను – అడ్డగింతు గావున ॥వేచి॥

– సి.ఎ.జె.ప్రసాదరావు.

749 క్రీస్తు పునరాగమనము

"ప్రభువు ఆగమనము సమీపించుచున్నది... యాకో 5:8

1. నీరాక సమీప్యమంచు – నేనిపుడే గుర్తించియుంటి నీరాక కొఱకై నా జీవితంబు నా యత్త పరచుము నా యేసు ప్రభో॥
2. నీరాక నిజమయ్య ప్రభువా – నేడో, రేపో, మరి యింకెపుడో= ఏ వేళనైన, ఆమర్మమును, నే – మది దలచ కృప నిమ్మో ॥యేసు ప్రభో॥
3. నీభీతి లేశంబులేక – ఎన్నెన్నో పాపాలుజేయ = వెనుకాడకుంటిన్, మితిమీరి పోతిన్ – నను నిలిపి స్థిరపరచుము॥యేసు ప్రభో॥
4. నా దీపమున నూనెలేదు – నా బ్రతుకున వెలుగేలేమి లేదు= సబ్బక్తి నూనె

శుద్ధాత్మా కాంతి – నా కొసగి వెలిగించుము ॥యేసు ప్రభో॥

5. కడబూర మ్రోగేటివేళ – మేఘాలు నిను మోయు వేళ = పరలోక వరుడా ఓ గొఱ్ఱెపిల్లా – నీ యొద్దకు నన్నెత్తుము ॥యేసు ప్రభో॥
6. విశ్వాస సంఘంబులోన – నీ జీవ గ్రంధంబులోన = నే జేర్పబడగ, ముద్రింపబడగ – రక్తముతో ముద్రించుము ॥యేసు ప్రభో॥
7. నిత్యుండ సర్వాధికారీ – నీ కొఱకు కనిపెట్టుచుండ= మోకాళ్ళు వంచి ప్రార్థించుచుండ – నీ యాత్మను నా కొసగుమ ॥యేసు ప్రభో॥
8. సర్వాంగ కవచంబు దాల్చి – వాక్యంబను ఖడ్గంబుబూని = సైతాను తోడ పోరాడుచుండ – బలమిమ్ము జయమిమ్ము ॥యేసు ప్రభో॥
9. నీ తీర్పు దినమందు రాజా – నీతి మంతుల సంఘమందు= నేనుండగలుగ కొనియాడగలుగ – నీతి వస్త్రము నిమ్ము ॥యేసు ప్రభో॥
10. నేనన్ని సమయంబులందు – నేనన్నికాలంబులందు = నీతోడగలిసి, జీవించగులగ – అనుభవము కలిగించుము ॥యేసు ప్రభో॥

– సి.ఎ.జె.ప్రసాదరావు

750

రా: శంకరాభరణం తా : త్రిశ్రగతి

పల్లవి: .....లే లెమ్ము అంతరాత్మ లేచి త్వరగా సిద్ధపడుమా

1. యేసు ప్రభువు భూజనులను – తీర్పుతీర్చు తరుణమయ్యెన్ కడబూరను ఊదగనే – మేఘంబుపైన ప్రభువు వచ్చున్ మోక్షంబునకో, నరకంబునకో నిర్ణయించే తీర్పు తీర్చున్ ॥
2. నిర్లక్ష్యముగా, నిర్భయముగా – ఎంతకాలము నిదురింతువు, సర్వాధికారి ప్రభువగు – న్యాయాధికారి, యేసువచ్చున్, జీవంబునకో, మరణంబునకో – నిర్ణయించే తీర్పు తీర్చున్ ॥
3. దైవభీతి, భక్తిలేక – ఎంతకాలము జీవింతువు – దైవదూతల్, జీవ గ్రంధం తెరచి నీ క్రియలు తెలియ చదువన్ – పై కెత్తుటయో, దిగవిడు చుటయో నిర్ణయించె తీర్పు తీర్చున్ ॥